# అష్షూరు

యూఫ్రటీసు టైగ్రిస్ నదుల మధ్య వున్న మైదాన ప్రాంతంలో బబులోనుకు ఉత్తరాన ప్రాచీన అష్టూరు వుండేది. అష్టూరు, బబులోను రాజ్యాలు (క్రీ.పూ. 9 శతాబ్ధం - క్రీ.పూ 6 శతాబ్దం) దేశపటం చూడండి. పేజీ 1864. ఈ ప్రాంతాన్ని అనేకులు పరిపాలించినప్పటికీ వారందరిలో సుమేరియన్లు బబులోనువారు ప్రముఖులు.

క్రీస్తు పూర్వం పదమూడవ శతాబ్దం నాటికే ప్రపంచ చరిత్రలో అష్షూరు ఆధిపత్యం చూప సాగింది. ప్రజ్ఞాపాటవాలకు యుద్ధ తంత్రానికి అష్టూరు ప్రసిద్ధి. బుద్ధికుశలత గలిగిన అష్టూరు రాజులుమెసపటోమియానంతా ఆక్రమించగలిగినంత బలమైన సైన్యాన్ని ఏర్పరు చు కొన్నారు.క్రీ.పూ. 900లో అష్టూరు తన దృష్టిని దక్షిణంవైపు పడమరవైపు మరల్చి సిరియా లోనూ ఇశ్రాయేలులోనూ తన ఆధిపత్యాన్ని చూపింది.

ప్రాచీనకాలపు ప్రజలకు అష్టూరు క్రూరత్వం తెలుసు. అష్టూరు వారు తాము చెరగొన్న బందీలపట్ల క్రూరంగా ప్రవర్తించేవారు. వారి దవడలకు సంకెళ్ళు గుచ్చి వారిని బందీలుగా తమ సామ్రాజ్యంలోని యితర ప్రాంతాలకు తీసికొనిపోయారు. తాము జయించిన ప్రాంతా ల్లోని ప్రజలను ఒక చోట నుంచి మరొక చోటికి స్థానభ్రంశం కావించడం అష్టూరు విధివిధా నాల్లో ఒకటి.

చాలా సంవత్సరాలు ఇశ్రాయేలుకు అష్మూరు ఒక పెనుముప్పుగా దాపురించింది. ఇశ్రాయే లు అవిధేయతను శిక్షగా దేవుడు అష్మూరును పంపిస్తున్నాడని అమోసు హోషేయ మీకా యెషయా ప్రవక్తలు హెచ్చరించారు కూడ (యెషయా 10:5). అష్టూరు చేసిన కొన్ని దాడుల గురించి 2 రాజులు గ్రంథంల సవివరంగా వుంది (15:29: 17:3,6,24: 18:9,13-25:19:35-37). అయితే, క్రీ.పూ. 853లో ఉత్తర సిరియాలోని ‘కర్కర్ వద్ద జరిగిన యుద్ధం గురించి బైబిల్లో ఏ ప్రస్థావనా లేదు. మూడవ షల్మనేసెరుకు వ్యతిరేకంగా రాజులందరినీ ఒక కూటమిగా ఏర్పరచి అష్టూరు ప్రాబల్యానికి కొద్దికాలం అడ్డుకట్ట వేసిన రాజు అహాబు రాజే అయినా ఈ వృత్తాంతం బైబిల్లో లేకపోవడం నిజంగా ఆశ్చర్యకరమే.

తుదకు,క్రీ.పూ. 722లో ఉత్తరరాజ్యమైన ఇశ్రాయేలు పూర్తిగా అష్షూరు వంశమైంది. ముఖ్యపట్టణమైన షోమ్రేను ధ్వంసమైంది. అష్టూరువారు రాజ్యంలోని యితర ప్రాంతాలకు ఇశ్రాయేలు ప్రజలను బందీలుగా తీసుకొనిపోయారు. క్రీ.పూ. 701లో సన్హెరీబు చేతుల్లో నుంచి దక్షిణ రాజ్యమైన యూదా తప్పించుకోగల్గింది గాని చాలా కాలం అష్షూరువారికి పెద్దమొత్తంలో పన్నులు చెల్లించింది (2 రాజులు 18:13-19:36). క్రీ.పూ. 651లో అష్షూరు

బనిపాల్ ఈజిప్టును జయించడంతో అష్షూరు రాజ్యవైభవం గరిష్ఠ స్థాయికి చేరింది. అయితే, వెనువెంటనే అష్మూరు సామ్రాజ్యానికి గడ్డుకాలం మొదలైంది. క్రీ.పూ.612లో అష్మూరు ముఖ్యపట్టణమైన నీనెవెను బబులోనువారు నాశనం చేశారు. అష్షూరు అంతర్ధానమయ్యే దినం గురించి సహూము ప్రవక్త ప్రకటించాడు.